PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 24-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 112 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్



బెంగళూరు: ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ధ్యానానికి గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో 150 దేశాల నుంచి 12.1 మిలియన్ల మంది పాల్గొన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో కలిసి గ్యాలప్ కీలకమైన వెల్‌బీయింగ్ అధ్యయనాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా గురుదేవ్ మాట్లాడుతూ.. "మనలో ప్రతి ఒక్కరం ధ్యానానికి రాయబారిగా మారి, మరింత అందమైన, ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం. చివరకి మనకు ఉన్నది ఇదొక్క గ్రహమే కదా" అని పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. సమాజంలో పెరుగుతోన్న ఒత్తిడి, ఘర్షణలు, మానసిక ఆరోగ్య సవాళ్ల మధ్య శాంతి, అంతర్గత బలాన్ని అన్వేషిస్తున్న ప్రపంచ ధోరణిని ప్రతిబింబించింది. బాల్య దశలో ప్రేమ, కరుణ, అవగాహన, ఏకాగ్రత వంటి గుణాలతో మనం సహజంగానే అనుసంధానమై ఉంటామని గురుదేవ్ వివరించారు. ఆ స్థితిలో ఉండకుండా మనల్ని అడ్డుకునే పరిస్థితులను వదిలేయడమే ధ్యానం అన్నారు. మానసిక శ్రేయస్సు, సామజిక సమన్వయంలో ధ్యానం పాత్రను చాటిచెప్పేలా ఐరాస సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని వార్షిక కార్యక్రమంగా అధికారికంగా ఆమోదించింది. ఈ ఏడాది వేడుకలు న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితి ట్రస్టీషిప్ కౌన్సిల్‌లో జరిగాయి.

పేజి 2లో

## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీ కారం చుట్టిన వాజ్‌పేయీ: రామ్మోహన్‌నాయుడు



భీమవరం: దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శ్రీకారం చుట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయనని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ర్యాలీలో రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వాజ్‌పేయీ గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు.

పేజి 2లో

## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు



2లో

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

### హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం



హైదరాబాద్,డిసెంబరు 22(ఆర్‌ఎన్‌ఎ): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీఐ



## ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్



అమరావతి: రాష్ట్రంలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో కొత్తగా టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

2లో

## కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి.. రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.

పేజి 2లో

## బీఆర్‌ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

- బీఆర్‌ఎస్‌పై ఘాటు విమర్శలు: బీఆర్‌ఎస్ పార్టీకి కండలు కరిగిపోయి కేవలం తోలు మాత్రమే మిగిలిందని, ఆ పార్టీ బాగా బలహీనపడిందని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.
- కేసీఆర్ పర్యటన ఉద్దేశం: పాలమూరు ప్రాజెక్టు సమస్యల కోసం కాకుండా, కేవలం తన పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవడానికే కేసీఆర్ బయటకు వచ్చారని ఆయన అన్నారు.




హైదరాబాద్: రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చెబుతున్నారని.. ఆ పార్టీకి కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్‌ఎస్ బలహీనపడిందని.. పార్టీ ప్రతిష్ఠ కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని చెప్పారు. గాంధీభవన్‌లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి జూపల్లి మీడియాతో మాట్లాడారు.

2లో

## అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి రూ. 103.96 కోట్లు

రాజధానిని వరద ముంపు నుండి తప్పించేందుకు డిజైన్లు

శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి భూమి కేటాయింపు

జరీబు భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర స్థాయి కమిటీ



2లో

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

- పార్టీ ఆవిర్భావ లక్ష్యం: యువతకు ఒక సరైన రాజకీయ వేదికను అందించాలనే ఉద్దేశంతోనే తాను 'జనసేన' పార్టీని స్థాపించానని పవన్ కల్యాణ్ తెలిపారు.
- సిద్ధాంతం ప్రాముఖ్యత: ఐడియాలజీ (సిద్ధాంతం) సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, గతంలో సిద్ధాంతాలను నమ్మి నక్సల్స్ బాట పట్టిన వేలాది మంది యువత ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.

2లో



# బతికుండగానే.. తల్లి మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ



**ఆమె పేరిట ఉన్న ఆస్తిని విక్రయించిన కుమారుడు**

**రిజిస్ట్రేషన్ రద్దు చేయించిన ఒంగోలు ఆర్డీవో**

ఒంగోలు కలెక్టరేట్: కన్న తల్లి బతికున్నా మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఆమె పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని కుమారుడు ఇతరులకు విక్రయించగా.. ఆర్డీవో విచారించి ఆ తల్లికి న్యాయం చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం కొమ్మవరం గ్రామానికి చెందిన విప్పల రమాదేవి(83)కి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. తన పోషణ గురించి కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో గుంటూరులోని వృద్ధాశ్రమంలో ఉంటున్నారు. ఆమెకు తన భర్త రిజిస్ట్రార్ సెటిల్‌మెంట్ ద్వారా 1995లో స్వగ్రామంలోనే సర్వే నం.155/1లో 1.96 ఎకరాల వ్యవసాయ భూమి వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు వెబ్‌ల్యాండ్‌లో ఆమె పేరిట నమోదు చేశారు. ఆ తర్వాత ఆమె కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి భూమిని అక్రమంగా పొందాలన్న ఉద్దేశంతో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తల్లి మృతి చెందినట్లు ధ్రువీకరణ పత్రం సృష్టించి సదరు భూమిని ఆయన పేరు మీద మార్చుకున్నాడు. అనంతరం ఆ భూమిని 2024లో సోము చిననాగిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించాడు. దీనిపై బాధితురాలు రమాదేవి ఇటీవల ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నకు ఫిర్యాదు చేశారు.

ఇరుపార్టీలకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టగా ఇరువురూ వాస్తవాన్ని అంగీకరించడంతో విక్రయ దస్తావేజును రద్దు చేయాలని దర్శి సబ్ రిజిస్ట్రార్‌కు ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు వెబ్‌ల్యాండ్‌లో రమాదేవి పేరు తిరిగి నమోదు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. సీనియర్ సిటిజన్ చట్ట ప్రకారం సంరక్షణ నిమిత్తం ప్రతి నెలా రూ.15 వేలను కుమారుడు ఆమెకు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భూమి అక్రమ విక్రయానికి సంబంధించి అప్పట్లో సహకరించిన తహసీల్దార్, వీఆర్వోలపై చర్యలతోపాటు రమాదేవి బతికి ఉండగానే మరణించినట్లు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యల నిమిత్తం కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు.

# విశాఖలో 189 టన్నుల పశు మాంసం పూడ్చివేత


ఆనందపురం: గోవులను వధించి.. ఆ మాంసాన్ని అక్రమంగా విదేశాలకు ఎగుమతి చేస్తున్న అంతర్జాతీయ రాకెట్‌ను విశాఖపట్నం సిటీ పోలీసులు ఛేదించారు. మొత్తం 189



టన్నుల మాంసాన్ని సీజ్ చేసి, కీలక నిందితులను అరెస్టు చేసినట్లు విశాఖ-1 డీసీపీ మణికంఠ మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ప్రధాన పోర్టుల్లో తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో, పశుసంవర్ధకశాఖకు అందిన ఫిర్యాదుల మేరకు రాష్ట్ర విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పరిధిలోని శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్‌లో తనిఖీలు నిర్వహించారు. అక్కడ విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచిన మాంసంపై అనుమానం రావడంతో.. శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ఈ పరీక్షల్లో ఆవు మాంసం, ఎద్దు మాంసం, గేదెమాంసం ఉన్నట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రధాన నిందితుడైన ఫర్హాన్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఇదో పెద్ద రాకెట్ అని తేలడంతో, ప్రధాన సరఫరాదారులైన మన్సూర్ అలీని మహారాష్ట్రలోని లోనావాలో, రషీద్ ఖురేషిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో అరెస్టు చేశారు. తప్పుడు ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్లు తయారు చేసి.. విశాఖపట్నం పోర్టు ద్వారా అక్రమంగా పశు మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. మిగతా ఆరుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీజ్ చేసిన మాంసాన్ని పూడ్చేందుకు కోర్టు అనుమతించడంతో.. జీవీఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి, పశుసంరక్షణ శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో 189 టన్నుల మాంసాన్ని పూడ్చిపెట్టినట్లు డీసీపీ తెలిపారు.

# రాయదుర్గం కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా



హైదరాబాద్: రాయదుర్గం పరిధిలోని కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా మరోసారి వెలుగు చూసింది. స్థానిక అంజయ్య నగర్‌లోని కో లివ్ గెర్నట్ పీజీలో డ్రగ్స్ దందా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులు, డ్రగ్స్‌ను వినియోగిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్, 6 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సరఫరాదారులను ఏపీకి చెందిన డ్రగ్ పెడ్లర్లు వంశీ దిలీప్, బాల ప్రకాశ్‌గా, వినియోగదారులను హైదరాబాద్‌కు చెందిన మణికంఠ, రోహిత్, తరుణ్‌గా గుర్తించారు. వారికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించిన ఎస్‌వోటీ పోలీసులు.. నిందితులను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.

# కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీఐ

మొదటి పేజీ తరువాయి

కమలానగర్: అనంతపురంలో సీఐపై కత్తితో దాడి చేసిన దేవరకొండ అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం రాత్రి మద్యం మత్తులో నిందితుడు అజయ్.. రాజా అనే యువకుడిపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదుతో సోమవారం ఉదయం ఆకుతోటపల్లి సమీపంలో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆటో డ్రైవర్‌తో కలిసి నిందితుడు అజయ్‌ను పట్టుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో అతడు పోలీసులపైనా దాడికి తెగబడ్డాడు. పోలీసులు తప్పించుకోగా ఆటో డ్రైవర్ బాబాకు గాయాలయ్యాయి. దీంతో రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా..అతడిపైనా నిందితుడు దాడి చేశాడు. దీంతో సీఐ ఎడమ భుజంపై గాయమైంది. ఈ క్రమంలో నిందితుడి మోకాలిపై సీఐ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగానే కాల్పులు జరపాల్సి వచ్చిందని సీఐ శ్రీకాంత్ వివరించారు. ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రిలో వీరంతా చికిత్స పొందుతున్నారు.

# కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి..

## రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు.

పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా? కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారు" అని ఉత్తమ్ విమర్శించారు.

# బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరువాయి

"పాలమూరు ప్రాజెక్టు సమస్య గురించి కాదు.. పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. ఆ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పూర్తిచేస్తానని గతంలో ఆయన చెప్పారు. పదేళ్లు పాలించి.. రూ.8 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన కాలువలు కూడా పూర్తిచేయలేదు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమన్నారు. నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండా ఆ పని చేశారు.

ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే మరో రూ.40-రూ.50వేల కోట్లు కావాలి. పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుంది. సాగుకు కాదు.. తాగునీటి కోసమని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పనులు మొదలుపెట్టవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇరు రాష్ట్రాలకు కలిపి 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు.. 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్లు వదిలేశారు" అని జూపల్లి విమర్శించారు.

ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయి

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేశాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా వారికి రాలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని ఇటీవల కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు.

# ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్

మొదటి పేజీ తరువాయి



దీని ద్వారా గర్భస్థ శిశువుల్లో లోపాలు గుర్తించే అవకాశం కలుగుతుందన్నారు. " ఒక్కో టిఫా స్కానింగ్ యంత్రానికి రూ.30.48 లక్షల వ్యయం అవుతోంది. పార్వతీపురం, అనకాపల్లి, నర్సీపట్నం, తుని, నందిగామ, ఒంగోలు, తెనాలి ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నాం. జనవరి నుంచి గర్భిణిలకు పూర్తి స్థాయిలో స్కానింగ్ సేవలు అందిస్తాం" అని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయీ: రామ్మోహన్‌నాయుడు

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయీ. అందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తే మంచి సేవ చేయొచ్చని నిరూపించిన నేత ఆయన. అణు పరీక్షలు చేస్తే భారత్‌పై ఆంక్షలు విధిస్తామని ఇతర దేశాలు హెచ్చరించినా ధైర్యంగా నిలబడ్డారు. మా దేశానికి ఏం కావాలో మేం నిర్ణయించుకోగలమని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను పెట్టిన ఘనత ఆయనది. దేశంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అక్కడ కూడా అభివృద్ధి చేశారు. చంద్రయాన్‌కు వాజ్‌పేయీనే పునాది వేశారు. ఆయనతో సీఎం చంద్రబాబుకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. రోడ్లు, ఐటీ రంగాల్లో అప్పట్లో వీరిద్దరూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఈనెల 25న అమరావతిలో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించనున్నారు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్

మొదటి పేజీ తరువాయి

అక్కడ దౌత్యవేత్తలు, ఉన్నతాధికారులు గురుదేవ్ నేతృత్వంలో జరిగిన ప్రత్యక్ష ధ్యానంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఈ సాధన భారత్‌లోని పలు నగరాలు, గ్రామాల నుంచి ఆఫ్రికా, యూరప్, ఆసియా, అమెరికాలు, ఆస్ట్రేలియా వరకు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది.

ధ్యానం, ఊహ, విజువలైజేషన్ మధ్య తేడాను గురుదేవ్ స్పష్టంగా వివరించారు. "ధ్యానం పేరుతో మనం చాలా ఊహలు చేస్తుంటాం. అది మరింత శ్రమకు దారితీస్తుంది. చాలా యాప్‌లు ఊహించమంటాయి. కానీ, ఊహించడం ధ్యానం కాదు. దృష్టిని లోపలికి తీసుకురావడం సరే. కానీ ఉద్రిక్తత లేకుండా వదిలేయడమే అసలైన రహసం. ధ్యానం చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కానీ, వాటి లక్ష్యం ఒక్కటే. నీకు నువ్వుగా ఉండటం. కేవలం ఉండటం మాత్రమే" అని గురుదేవ్ అన్నారు.

భారీ ర్యాలీలు లేదా ఉత్సవాల్లా కాకుండా ఈ కార్యక్రమం ప్రత్యేకత పంచుకున్న నిశ్శబ్దం, సామూహిక స్థిరత్వంలో ఉంది. 60కిపైగా దేశాల నుంచి విద్యార్థులు, రైతులు, ఖైదీలు వంటి విభిన్న వర్గాల ప్రజలను ఇది ఏకం చేసింది. ప్రపంచ ధ్యాన దినోత్సవానికి ముందుగా గ్యాలప్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కలిసి ప్రకటించిన ధ్యానం, వెల్‌బీయింగ్‌పై ప్రపంచంలోనే తొలిసారి నిర్వహిస్తున్న అధ్యయనం ఈ ఉద్యమానికి మరింత బలం చేకూర్చింది. ఈ సహకారంలో భాగంగా గ్యాలప్ వరల్డ్ పోల్‌లో ధ్యానానికి సంబంధించిన కొత్త ప్రశ్నలను చేర్చనుంది. దీని ద్వారా ధ్యానం భావోద్వేగ ఆరోగ్యం, జీవన మూల్యాంకనం, సామాజిక శ్రేయస్సుతో ఎలా సంబంధం కలిగి ఉందో డేటా ఆధారితంగా విశ్లేషించవచ్చు. ఇంత పెద్ద స్థాయిలో ఇలాంటి డేటాసెట్ ఇప్పటివరకు లేదు. గ్యాలప్ తాజా పరిశోధనల ప్రకారం.. ఒత్తిడి, ఆందోళన వంటి ప్రతికూల భావాలు ప్రపంచవ్యాప్తంగా ఇంకా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఇది మానసిక ఆరోగ్యానికి విస్తృతంగా అమలు చేయగల పరిష్కారాల అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఐరాస వేదికపై గురుదేవ్ చెప్పినట్లుగా.. 'ధ్యానం ఇక విలాసం కాదుబీ అది ఒక అవసరం' అనే భావన ఇప్పుడు దౌత్య వేదికల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతిధ్వనిస్తోంది'. ఈ అధ్యయనానికి సంబంధించిన ప్రపంచ స్థాయి ఫలితాలు 2026 డిసెంబరులో వెలువడనున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ప్రజా విధానాలు, విద్యా రంగం, ఉద్యోగ ప్రదేశాల్లో వెల్‌బీయింగ్ కార్యక్రమాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

"కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి" అని పవన్ పేర్కొన్నారు.ద

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి

అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయించిందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయాలను ఆయన వెల్లడించారు. క్వాంటం పరికరాలు రానున్న నేపథ్యంలో 43 వేల చదరపు అడుగుల్లో రెండు భవనాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారుల నివాసాల ఇంటీరియర్ పనులకు రూ. 109 కోట్లు, సీఆర్డీఏ పాలనా వ్యయాలకు రూ. 100 కోట్లు కేటాయించామన్నారు. శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి 23.127 ఎకరాలను 60 ఏళ్ల పాటు నామమాత్రపు లీజుకు ఇచ్చామని, వారు రూ. 750 కోట్లు వెచ్చించనున్నారని తెలిపారు. రాజధానిని వరద ముంపు నుండి కాపాడేందుకు నెదర్లాండ్స్ సహకారంతో 6 రిజర్వాయర్లు, కెనాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదనపు వరద నీటి తరలింపునకు రూ. 443.76 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. జోన్ 8 అభివృద్ధి పనులకు రూ. 1,358 కోట్లు మంజూరు చేశామని, జరీబు భూములపై రైతుల అపోహలు తొలగించేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 2014 నాటి శాటిలైట్ చిత్రాల ఆధారంగా జరీబు భూములపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

# కేవల్ కిషన్ ముదిరాజ్ పోరాటం దేశానికి ఆదర్శం

- ప్రజల గుండెల్లో గుడికట్టుకున్న మహాయోదుడు కేవల్ కిషన్ ముదిరాజ్!
- 26 నాటి కేవల్ కిషన్ జాతర ని విజయవంతం చేయండి!
- బీఆర్ఎస్ ప్రభుత్వం కేవల్ జాతరకు నిధులు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది!
- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్23 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**



ఒక వ్యక్తికి ప్రజలు ప్రతి సంవత్సరం జాతర జరుపుతున్నారంటే ఆ వ్యక్తి పోరాటం, త్యాగం ఎలాంటిదో తెలుస్తుందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు మంగళవారం రోజున ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు యామ ధర్మ ఆధ్వర్యం లో పోరాట యోధుడు కేవల్ కిషన్ ముదిరాజ్ గారి జాతర వాల్ పోస్టర్ ను విడుదల చేసిన సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు చిన్నకోడూర్ గ్రామ నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ గారితో కలిసి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కేవల్ కిషన్ గారు సాయుధ పోరాటం లో ముఖ్య భూమిక పోషించారు అని పేదల సంక్షేమం కోసం అనుక్షణం పరితపించేవాడని ఆయన పసితనం నుండే సమ సమాజ నిర్మాణం కోసం పరితపించేవాడని దున్నే వాడికి భూమి ఉండాలని భూములు పంచి పెట్టారని అలాగే కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు అని పోరాటం లో భాగంగా గ్రామాలను పర్యటిస్తూ ప్రజలను మమేకం చేసి చైతన్య పరిచాడు అని తద్వారా పాలకులకు శత్రువుగా మారడని జీర్ణించుకోలేని పాలకులు కేవల్ కిషన్ గారిని హత్య చేసి రోడ్ ప్రమాదంగా ప్రజలను నమ్మించారని 1960 డిసెంబర్ 26న మాసాయిపేట లో ప్రజల తో సమావేశం నిర్వహించి ముగించుకొని వెళ్తున్న సమయంలో లారితో ఢీ కొట్టించి దుండగులు హత్య చేయించారని అన్నారు ఇది హత్యే అని ప్రజలకి తెలిసిన ప్రజలు నిస్సాయంగా ఉండిపోయారని అన్నారు దొరలు, జమీందార్ల ఆగడాలను ఎదుర్కొని నిజాం నవాబుల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన కేవల్ కిషన్ గారి చరిత్రను నేటికి పల్లె ప్రజలు మరువలేక పాటల రూపం లో పాడుకుంటూ చందయిపేట , పొలం పల్లె చౌరస్తా వద్ద కేవల్ కిషన్ గారి గుడి కట్టి నేటికి జాతర జరుపుకుంటూ దేవుడి గా పూజిస్తున్నారు అని అన్నారు ప్రజలు మరువలేని వ్యక్తి కి జాతర జరుపుతుంటే నేటి ప్రభుత్వం హా దిక్కు గా చూడటం లేదని గత ప్రభుత్వం గారి నాయకత్వం లో మాజీ మంత్రి హరీష్ రావు జాతర కోసం ప్రతియేట 5 ( ఐదు ) లక్షలు కేటాయించారు అని ఉద్యమ కారులను గుర్తిస్తూ పెద్ద పీట వేస్తానన్న రేవంత్ రెడ్డి గారికి కేవల్ కిషన్ గారి జాతర కనపడటం లేదా అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ , యామ ధర్మ , ఇట్టబోయిన శ్రీనివాస్, యాట సత్యలక్ష్మి యాదగిరి, మిద్దె రవి , వెల్కటూర్ శ్రీకాంత్ , గొడుగు శ్రీనివాస్ , గాడిచర్ల నాగరాజు, ఇట్టబోయిన బాబు , ఎయ్య రాజయ్య , కొత్త బాల్ రాజ్, గంట శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి మనుగడకే యేసు క్రీస్తు జన్మదినం

- చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ**





ప్రపంచ మానవాళి మనుగడకే యేసు క్రీస్తు జన్మించాడని చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వం మద్దూరు, చేర్యాల,కొమురవెల్లి, దూలిమిట్ట మండలాల క్రైస్తవ సోదరి సోదరులకు నిర్వహించిన క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమం చేర్యాల పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో పాస్టర్ మోజస్ అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశం అందించడంలో యేసు క్రీస్తు బోధనలు చాల మానవాళికి అందించాడని అలాంటి ప్రేమ, దయ,జాలి, శాంతి కలిగి ప్రతి ఒక్కరం ఉండాలని అన్నారు. యేసు బోధనలు పాటించిన నాడే నిజమైన క్రిస్మస్ మన జీవితంలో జరిగిందని అనుకోవాలని అన్నారు.అనంతరం యేసు జన్మదినానికి సూచనగా కేక్ కట్ చేసి ఆయా మండలాల నుండి వచ్చినా దైవ సేవకులకు, ఆయా సంఘాల నాయకులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో దూలిమిట్ట,కొమురవెల్లి, చేర్యాల మండలాల అర్ ఐలు రవీందర్, ఐలయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సాధించిన వార్డు మెంబర్ హైమద్.

- మూడు పర్యాయాలు 7వ వార్డులో ఎన్నిక..
- హైమద్ సేవలకు పట్టం కట్టిన ప్రజలు.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఒకే వార్డులో మూడు పర్యాయాలు గెలుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు ఓ వార్డు సభ్యుడు.. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరులో ఏడో వార్డు సభ్యుడిగా 2014 నుంచి 2025 వరకు జరిగిన ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుస్తూ హ్యాట్రిక్ సాధించాడు. స్వంత ప్రయోజనాల కన్నా ప్రజల ప్రయోజనాలే మిన్న అని భావించి వార్డులో ఉన్న ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాడు. ఏ ఆపద వచ్చినా అండగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి కాలనీ ప్రజల మనసు గెలుచుకున్నాడు. ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాడు. అతన్ని గ్రామస్తులు కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. తమ కు సేవలను గుర్తించి ఎన్నుకున్న ప్రజలకు, సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు హైమద్ కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలను గౌరవించాలి





- బ.సా.అ.మహారాష్ట్ర అధ్యక్షుడు నాగెల్ల దేవానంద్.

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాగేళ్ల దేవానంద్ తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి వారి కార్యాలయం కోసం యాభైవేల రూపాయలు విరాళం అందజేశారు. ఆదివారం రాత్రి ముంబాయి లోని దాదర్ లో గల దేవరాజ్ హాల్ లో జరిగిన తెలుగు మాదిగ మహా సంఘం ముంబాయి వారి 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాగెల్ల దేవానంద్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి కులం దేనికదే ఒక ప్రత్యేకమైనదని,ప్రతీ కులం ఒక కుల వృత్తితో ఒకరికి ఒకరు తోడై ఉంటారన్నారు.ప్రతి కులం మరోక కులంతో అనుభందం కలిగి ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తమ కులాన్ని ప్రేమిస్తూనే మన సోదర కులాలను (అన్ని వర్గాల ప్రజలను) గౌరవించాలన్నారు. తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి వారు చాలా సంవత్సరాల నుండి ఒక స్వంత కార్యాలయం కావాలనే తపనలో ఉన్నామని దానికి సంస్థ వద్ద ఉన్న డబ్బులు సరిపోవు దాతలు ముందుకు రావాలని కోరగా నా వంతు సహాయం కింద యాభైవేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.ఇదే స్ఫూర్తిగా తీసుకున్న తెడ్డు బాబు పోచన్న,జోగు రాజలింగం ఇరువురు యాభై , యాభై వేలు ప్రకటించారని పేర్కొన్నారు.మరి కొందరు కూడా తమకు తోచిన విదంగా విరాళాలను ప్రకటించారని తెలిపారు.

**నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

ప్రతి సంవత్సరం మాదిరిగానే 2026 సంవత్సరం క్యాలెండర్ లను దేవానంద్ తో పాటు వేదిక పైన ఉన్న పెద్దల సమక్షంలో ఆవిష్కరణ చేసి సభలో పాల్గొన్న ప్రతిఒక్కరికి నూతన సంవత్సర క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సభకు మాదిగ మహా సంఘం ఫౌండర్ మెంబర్ కొమ్ము రంగరాజు అధ్యక్షత వహించి ప్రసంగించారు.కులం ఐక్యత కోసం పటిష్టత కోసం నేటి యువత, విద్యావంతులు, వ్యాపార రంగంలో ఉన్నవారు తప్పకుండా కృషి చేయాలన్నారు.సంస్థ మరో ఫౌండర్ మెంబర్ ,సీనియర్ అద్వయిజర్ నల్లా మల్లికార్జున్ రావు మాట్లాడుతూ మాదిగలు అంటే మహా ఆదిగలని పురాణ ఇతిహాసల ప్రకారం కూడా మహా ఆదిగలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు.నేటి సమాజంలో అందరూ విద్యావంతులు అవడం మారుతున్న సామాజిక పరిస్థితుల వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం వలననే అనేక మార్పులు జరిగాయన్నారు.సమిష్టిగా కలిసి పనిచేయడం వారి సమస్యల పట్ల స్పందించి తగిన ప్రోత్సాహం ఇవ్వడమే మా ప్రధాన ఎజెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అద్వయిజర్ తెడ్డు బాబు రాజన్న,కోశాదికారి గంగడోల్ల రాజారామ్, ఉపాద్యక్షులు ఏనుగంటి నరేంద్ర , ఉపకోశాదికారి మేకలబాబు,కోర్ కమిటీ సభ్యులు నల్లూరి బాబు,జోగు రాజలింగం,తెడ్డు బాబు పోచన్న,దేవేంద్ర ఉల్లేగా, మనిబాబు,చెప్యాల బాబు, సంజయ్ యేమల,రమేశ్ విలేపార్లే తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సర్వ సభ్య సమావేశం.

**మేకార్తి దినపత్రిక. మోర్తాడ్ మండల రిపోర్టర్ నగేష్**





ఈరోజు సికింద్రాబాద్. కన్వెన్షన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ముఖ్య అతిధి గా జాతీయ రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గారు గ్రేటర్ గౌరవ అధ్యక్షులు పవన్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .నిరంజన్ సికింద్రాబాద్ రీజినల్ గౌరవ అధ్యక్షులు బాలరాజ్ రాష్ట్రవైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ .శ్రీనివాస్ రీజినల్ చైర్మన్ చక్రవర్తి రీజినల్ వైస్ చైర్మన్ నగేష్ ఆర్మూర్ డిపో సెక్రెటరీ. రవీందర్ మరియు అన్ని జిల్లాల డిపో సెక్రటరీలు అధ్యక్షులు డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు అధిక సంఖ్యలో ఈ సమావేశానికి హాజరైనారు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వారికి రావాల్సిన పిఆర్సీలు ఉద్యోగుల సమస్యలకోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు మార్చి 10 లోపు ప్రభుత్వంలో విలీనం చేయకపోతే బస్సు బవన్ ముట్టడిస్తామని అందుకు సిద్ధంగా ఉండాలని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు

# జెడ్పిటిసిలు ఎంపీటీసీలుగా అవకాశం ఇవ్వాలని

నేను పాపని సురేష్ భూంపల్లి అక్బురుపేట బేగంపేట గుర్రాలపల్లి కూడవెల్లి ఎంపీటీసీ బరిలో

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ ప్రతినిధి**



నేను ప్రస్తుతం దుబ్బాక విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ గా.. తెలంగాణ ఉద్యమంలో 2007 నుంచి అయితేనేమి... .ఇప్పటివరకు పార్టీలో కొత్త ప్రభాకరన్న ఆదేశాల మేరకు పార్టీలో విద్యార్థి నాయకునిగా చురుకుగా పనిచేస్తూ..నియోజకవర్గములో పార్టీ ఏ పిలిపిచ్చిన, యే భాద్యత అప్పజెప్పిన క్రమశిక్షణగా ఒక కార్యకర్తగా పనిచేసిన ,అప్పటి దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి నేతృత్వంలో అయితేనేమి, ఇప్పటి గౌరవ ఎమ్మెల్యే కొత్త ప్రభాకరన్న ఆధ్వర్యంలో కూడా ఇప్పటి వరకు కూడా ఏ పని భాద్యత అప్పచెప్పిన పార్టీకి అంకిత భావం తో పనిచేస్తూ..నియోజకవర్గ ములో అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో తిరుగుతూ బిఆర్ ఎస్వీ కమిటీ లు మరియు, యువజన కమిటీలు వేస్తూ..పార్టీ పటిష్టకు పని చేసిన, .. నాకు గతంలో,ఎంపీటీసీ గా అవకాశము, వచ్చినా పార్టీ పెద్దల సూచన వేరే కార్యకర్తకు మేరకు..తప్పుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.అప్పుడు తదనంతరం మిరుదొడ్డి %ఖుఎఎ% వైస్ చైర్మన్ గా మాట ఇచ్చిన సందర్భం నేపథ్యంలో ఆ అవకాశం కూడా ఇవ్వలేదు,నాకు మొండిచెయ్యి చూపియ్యడం జరిగింది .కావునా. ఈసారి అయిన.పార్టీ కోసం అనునిత్యం కష్టపడిన నన్ను గుర్తించి నాతో పాటు కష్టపడిన కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని..స్థానిక సంస్థల ఎన్నికల్లో..జడ్పీటీసీలు గా,ఎంపీటీసీలు గా అవకాశం ఇవ్వాలని..గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు, గౌరవ ఎమ్మెల్యే కొత్త ప్రభాకరన్న ,బక్కి వెంకటయ్య సోలిపేట సతీష్ రెడ్డి మరియు బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు జీడీపల్లి రవి పంజాల శ్రీనివాస్ గౌడ్ స్వరూపా బుచ్చయ్య, బోయ శ్రీనివాస్, ఉల్లేంగల నరేష్ , మరియు ప్రస్తుత సర్పంచులు జెన్నారెడ్డి,మండల కుమార్,కూడవెల్లి రాజు,కడవేరుగు సిద్దిరాములు,జయరాజ్ ,నాగరాజు యంపీటీసీ పరిధిలో గ్రామ సీనియర్ నాయకులు అవకాశం ఇవ్వాలని..కోరుకుంటున్న..

# సర్పంచ్ ను సన్మానించిన బద్దిపడగే కృష్ణారెడ్డి.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం సలాకపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ ను సన్మానించిన మద్దూరు మండలం మాజీ ఎంపీపీ బద్దిపడిగే కృష్ణారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మరియు గెలుపు కోసం కృషి చేసిన గ్రామ ప్రజలు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి . మండల యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి బియ్య రమేష్ ఎర్ర రాములు బబ్లు వగలబోయిన శ్రీనివాస్ గడిపే ప్రభాకర్ ఎండి అక్రమ్ తాళ్లపల్లి కిష్టయ్య వగలబోయిన శ్రీనివాస్ గూడ రాజిరెడ్డి వార్డు సభ్యులు గడిపే నిర్మల బిక్షపతి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విజ్ఞాపన పత్రం అందజేత.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల ఆర్ టి సి బస్ స్టాండ్ స్థలాన్ని ఆర్ టి సి అభివృద్ధి పనులకే వినియోగించాలని ఇతర నిర్మాణాలు అందులో చేపట్టకూడదని, అలాగే భూమిని దానపూర్వకంగా ఇచ్చిన గుళ్ళపల్లి తిరుమల యాదగిరి రావు, కల్వకోట సురేందర్ రావు ల విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రయాణ ప్రాంగణానికి వారి పేర్లను పెట్టాలని దాతల కుటుంబ సభ్యులు కోరారు. ఈ మేరకు హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యాలయం ' బస్ భవన్ ' లో కార్పొరేషన్ వైస్ చైర్మన్ %ം% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. నాగిరెడ్డి ని కలిసిన కుటుంబ సభ్యులైన గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, కల్వకోట రాజేశ్వర్ రావు లు విజ్ఞాపన పత్రం అందజేశారు. తమ తండ్రి,తాతలు ప్రయాణీకుల సౌకర్యం కొరకు బస్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారని,కానీ అందులో కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మాణంకోసం పనులను మొదలుపెట్టారని, దీనివలన బస్ లు తిరగడానికి భవిష్యత్ ప్లాట్ ఫారం ల విస్తరణకు ఆటంకం కలిగి తమ పెద్దల ఆశయం నెరవేరదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల విలువైన భూమిని తమ పెద్దలు ఇచ్చినప్పటికీ వారి పేర్లను ఇక్కడకూడా ప్రదర్శించలేదని, ప్రారంభం చేసిన రాజకీయనాయకుల పేర్లు మాత్రం పెద్దగా శిలాఫలకాలపై రాశారని, భవిష్యత్ తరాలకు తెలిసేవిధంగా ఇప్పటికైనా ప్రయాణ ప్రాంగణానికి దాతల పేర్లను పెట్టి వారిని గౌరవించాలని వారు కోరారు. ఇదే విషయాన్ని ఫోన్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా తీసుకుని వచ్చామని వారు తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రేవంత్‌కు కేసీఆర్ చిక్కినట్లే!

మేకార్తి దినపత్రిక,

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం, డీపీఆర్ వెనక్కి, 40 టీఎంసీల లేఖ.. ఇలా చాలా అంశాలను కేసీఆర్ రాజకీయ అంశాలుగా మార్చారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీపై వేసిన రాళ్లే. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని ఎదుర్కోవడానికి రెడీ అయింది. ఆయనకు కౌంటర్ గా పెట్టిన ప్రెస్‌మీట్‌లు, చిట్‌చాట్‌లు అన్నీ రాజకీయం. కానీ అసెంబ్లీలో చర్చించి.. అసలు తప్పెవరిదో తేల్చడం మాత్రం..ప్రజలతో ముడిపడిన రాజకీయం. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇదే అంశంపై సవాల్ చేశారు. జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నారు. కేసీఆర్ వచ్చి చెప్పుకోవాల్సింది చెప్పుకోవచ్చని సవాల్ చేశారు. కేసీఆర్ వచ్చినా రాకపోయినా రేవంత్ తన గేమ్ ఆడతారు. బీఆర్ఎస్ నేతలు బయట ఎన్ని కబుర్లు చెప్పినా అవి వ్యాలిడ్ అయ్యే అవకాశాలు ఉండవు.

### చిచ్చు రాజేసింది కేసీఆరే !

నీళ్లను నిప్పులుగా మార్చి రాజకీయంగా పండగ చేసుకుందామని కేసీఆర్ రెండేళ్ల తర్వాత తన పాత ఆయుధంతో బరిలోకి వచ్చారు. ఆయన ఇప్పుడు దాన్ని పట్టుకుని నిలబడి కొట్లాడాల్సిందే. ఎందుకంటే ఆయన చిచ్చు పెట్టేశారు. ఇప్పుడు దానికి ఎవరు కారణం.. ఎవరి వల్ల నష్టం.. ఎవరు నిర్లక్ష్యం చేశారు అన్నది రెండు పార్టీలు తేల్చుకోవాలి. ఇంకా చెప్పాలంటే కేసీఆర్, రేవంతే తేల్చుకోవాలి. ఇప్పుడు కేసీఆర్ తాను చెప్పాలనుకున్నది మైక్ ముందు మాత్రమే చెబుతాను.. అసెంబ్లీకి మాత్రం రాను అంటే ప్రజలు కూడా వ్యతిరేకంగా స్పందిస్తారు. ఎందుకంటే ఈ అంశంపై ఆరోపణలు చేసింది కేసీఆర్. వాటిని అసెంబ్లీలో ప్రజల ముందు పెట్టాల్సింది కూడా ఆయనే. నిజమని నిరూపించాల్సింది కూడా ఆయనే.

### అసెంబ్లీకి రాకపోతే రేవంత్ కు అడ్వాంటేజ్ !

కేసీఆర్ అసెంబ్లీకి హాజరుపై స్పష్టత లేదు. ప్రెస్మీట్ తర్వాత ఓ జర్నలిస్టు అసెంబ్లీకి వెళ్తారా అని అడిగితే.. ధ్యాంక్యూ అని చెప్పి వెళ్లిపోయారు. నిజంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎదుర్కొంటా.. తోలు వలుస్తా అని ఆయన చెప్పినట్లయితే ఓ రేంజ్ పోరాటాన్ని అందరూ ఎక్స్ పెక్ట్ చేసేవారు. కానీ అసెంబ్లీకి వచ్చేందుకు ఆయన సుముఖంగా లేరని మాత్రం ఆ



ఎక్స్ ప్రెషన్ తో అర్థమైపోతుంది. నిజంగా ఆయన అసెంబ్లీకి రాకపోతే రేవంత్ రెడ్డి వన్ సైడ్ బ్యాటింగ్ చేస్తారు. కేటీఆర్, హరీష్ సభలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ ప్రతిపక్ష నేత. పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఆయన చెబితేనే విలువ ఉంటుంది. లేకపోతే రేవంత్ చెప్పే మాటలే ప్రజల్లోకి వెళ్తున్నాయి. సోషల్ మీడియాలో.. బయట ఎంత ప్రచారం చేసుకున్నా.. అవేమీ వ్యాలీడ్ అవ్వవు.

### బహిరంగసభలు పెట్టగలరా?. అసెంబ్లీకి సరిపోతాయా?

పదిహేను రోజుల్లో మూడూ బహిరంగసభలు పెడతానని కేసీఆర్ ప్రకటించారు. తాను కూడా వెళ్తానన్నారు. అదే సమయంలో అసెంబ్లీ జరుగుతుంది. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లకుండా.. అసెంబ్లీలో రేవంత్ మాట్లాడేదానికి బహిరంగసభల్లో కౌంటర్ ఇస్తానని చెప్పడం చట్టసభల్ని అవమానించడమే అవుతుంది. అంటే ప్రజల్ని అవమానించడమే అవుతుంది. బహిరంగసభల్లోఏం మాట్లాడినా ప్రజలు దాన్ని ఎదురుదాడిగానే చూస్తారు కానీ చట్టబద్ధంగా చూడరు. అందుకే కేసీఆర్ అసెంబ్లీకి హాజరవడం వల్లనే బీఆర్ఎస్ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. లేకపోతే రేవంత్ రెడ్డి.. కేసీఆర్ విసిరిన వాటర్ బాల్‌ను సిక్సర్ కొట్టి.. మరోసారి విన్నర్‌గా నిలుస్తారు.

# మేమెంతో మాకంత వాటా ఇవ్వాలి.

- జీహెచ్ఎంసీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్ కురుమ.
- కొండపోచమ్మ ఆవరణలో కురుమల ఆత్మీయ సమ్మేళనం.



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాజకీయాల్లో ఉద్యోగాల్లో మేమెంతో మాకు అంత వాటా ఇవ్వాలని జీహెచ్ఎంసీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ డిమాండ్ చేశారు. చేర్యాల మండలం నాగపురి గ్రామ శివారులోని కొండపోచమ్మ ఆవరణలో ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళనంలో బూరుగడ్డ పుష్ప నాగేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని వెనుకబాటుతనాన్ని పూడ్చాలంటే రాజకీయ రంగాలతో పాటు ఉద్యోగం వ్యాపారంగా, ఆర్థికంగా అన్ని విధాల ఎదగాలని తెలిపారు. స్థానిక సంస్థల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లన్న, ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ జింధం రాజమల్లయ్య, కేవైసీఎస్ రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కోరే ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, యూత్ జిల్లా అధ్యక్షులు కంతుల రమేష్, జిల్లా నాయకులు అందే అశోక్, ఆత్కూరి జయరాములు, ఈరి భూమయ్య, ఎగుర్ల ఎల్లయ్య, గోరుకంటి రమేష్, సంగెం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీల నిర్వహించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన ఇంచార్జి కలెక్టర్, హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ



అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. డ్రంక్ %ം% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అటవీ శాఖ అధికారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం ముసుగులో భర్త హత్య గుండెపోటు అంటూ నాటకం!

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ హైదరాబాద్




హైదరాబాద్ బోడుప్పల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన మానవ సంబంధాల విలువను ప్రశ్నార్థకంగా నిలిపింది. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడన్న కారణంతో కట్టుకున్న భర్తను భార్యనే కిరాతకంగా హత్య చేసిన దారుణం వెలుగుచూసింది.బోడుప్పల్‌కు చెందిన అశోక్, పూర్ణిమ దంపతులు అక్కడే నివాసం ఉంటున్నారు. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే కొంతకాలంగా పూర్ణిమకు మరో యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఈ విషయం భర్త అశోక్‌కు తెలిసి, అతడు అడ్డుపడటంతో గొడవలు తీవ్రతరం అయ్యాయి.తమ సంబంధానికి అశోక్ అడ్డొస్తున్నాడని భావించిన పూర్ణిమ, తన ప్రియుడు మరియు అతడి స్నేహితుడి సహాయంతో భర్తను దారుణంగా కొట్టి హతమార్చింది. అనంతరం అశోక్ గుండెపోటుతో మరణించాడంటూ కట్టుకథ అల్లి, పోలీసులు మరియు బంధువులను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించింది.అయితే మృతిలో అనుమానాస్పద పరిస్థితులు ఉండటంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టగా, అసలు నిజం బయటపడింది. విచారణలో పూర్ణిమ పాత్రతో పాటు ప్రియుడు, అతడి స్నేహితుడి ప్రమేయం తేలడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపగా, ఒక కుటుంబం పూర్తిగా విచ్ఛిన్నమైంది. ముఖ్యంగా 12 ఏళ్ల బాలుడి భవితవ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి కలెక్టర్
- క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ముందస్తు క్రిస్మస్ వేడుకలు సిరిసిల్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం బీవై నగర్ లోని బేతెస్థా బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ. రెండు లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన చర్చీల్లో రంగులు, విద్యుత్ దీపాల అలంకరణకు రూ.30 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు. పండుగ నేపథ్యంలో ప్రేమ, సంతోషం పంచాలని పేర్కొన్నారు. అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మహాత్మాజ్యోతి బాపులే విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.

## పంచతంత్ర పాఠశాల విద్యార్థులచే ఘనంగా రైతు దినోత్సవం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు రైతులు వద్దకే వెళ్లి రైతులు పడే కష్టం రైతు యొక్క విలువ ఈ దేశానికి రైతు ఎంతో ముఖ్యం రైతు పండించే ధాన్యమే మీదనే ఆధారపడి ఉంటుంది కాబట్టి వారి వద్దకు వెళ్లి వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. భావితరాలకు రైతు యొక్క విలువ తెలియాలని రైతు పడే కష్టం కనులారా చూడాలని వారిని తీసుకెళ్లి విద్యార్థులచే రైతులకు సన్మానించడం ఎంతో ఆనందదాయకమని ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 గంభీరావుపేట మండల రిపోర్టర్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగ గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం ప్రాముఖ్యతను తెలియజేశారు. నిత్యజీవితంలో గణితం యొక్క ఉపయోగం ఎంతో ఉందని తెలిపారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ యొక్క బాల్యం, విద్యాభ్యాసం, గణిత శాస్త్రానికి అతను చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. వివిధ విభాగాల అధ్యాపకులు కూడా శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, వి వాణి, డాక్టర్ ఎన్. ఆది విష్ణు, శ్రీనివాస్, సుచరణ్, కృష్ణప్రసాద్, జగన్నాథం, భార్గవి, దీపిక, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## 25న మహా మండల పడిపూజ

- అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో డిసెంబర్ 25న మహా మండల పడిపూజ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి ముస్తాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 25న గురువారం ఉదయం 6:30 గంటలకు గణపతి హెూమం, 10 గంటలకు మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, తదనంతరం లక్ష పుష్పర్చన, సాయంత్రం 6:30గంటలకు తిరు దీపారాధన హరిద్రా గణపతి పూజ, రాత్రి 8 గంటలకు వివిధ రకాల సుగంధ ద్రవ్య షతౌషదీ సహిత మహా బలాభిషేకం, రాత్రి 10 గంటలకు మహా నివేదన,పడి హారతి పూజా కార్యక్రమలు నిర్వహించినట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య అనుభూతిని పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

- బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 గంభీరావుపేట మండల రిపోర్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని,అన్నం పెట్టడం కోసం అ హర్నిశలు కృషి చేసే రైతన్నకు కోటి వందనాలు పేర్కొన్నారు. సైనికులు దేశానికి కాపాడే బాధ్యత తీసుకుం టే.. రైతు దేశాని కి అన్నం పెట్టే గొప్ప బాధ్యతను తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వార్డు మెంబర్లు ఎగదండి స్వామి చిలక ప్రశాంత్ కరువారి శంకర్ అక్క పెల్లి శిరీష అక్కపెల్లి లత ఎగదండి అర్జున్ ఈరబోయిన నరేష్ బ్రహ్మకుమారిస్ సుకన్య లలిత పద్మ విజయ శారద తులసి సుజాత తో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఉరి వేసుకొని యువకుడి మృతి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 23 గంభీరావుపేట మండల రిపోర్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన పర్సా ధనుష్ తండ్రి ఆంజనేయులు వయసు 17 సంవత్సరాలు(గొల్ల కురుమ కులం) ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు ఇతడు పుట్టుకతోనే షుగర్ వ్యాధి ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకోగా అది గమనించిన ఇంటి పక్కల వాళ్ళు చికిత్స నిమిత్తం ముస్తాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరీక్షించి చనిపోయాడని తెలిపారు చిన్నప్పటి నుండి షుగర్ పిట్స్ వ్యాధితో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది తనకు తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని తన కొడుకు మరణంలో ఎటువంటి అనుమానం లేదని తన తల్లి పర్సా రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీ బుగ్గ రాజేశ్వర్ తండా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గిరిజన నాయకులు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23 ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం శ్రీ బుగ్గ రాజేశ్వర్ తండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గిరిజన నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సమక్షంలో ఏఎంసి డైరెక్టర్ ధరావత్ గణపతి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను చిన్నాభిన్నం చేసి వేల కోట్ల అప్పులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఇది ప్రజా పాలన అందిస్తున్న పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార

# రాయిటర్స్ చిలకజోస్యాలు మోదీ ఎందుకు వైదొలుగుతారు?

- వచ్చే ఏడాది ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదవి నుంచి దిగిపోతారా..?.
- ఆయనకు బదులు మరొకరు ప్రధాని పదవి చేపడతారా?

**మేకార్తి దినపత్రిక,**



రేసులో చంద్రబాబు, లోకేష్ ఉంటారా?. అంతర్జాతీయ మీడియా ఏజెన్సీ రాయిటర్స్‌కు ఇండియా తరపున కాలమిస్ట్‌గా వ్యవహరిస్తున్న జర్నలిస్టు ఒకరు చేసిన విశ్లేషణ వైరల్ గా మారింది. మామూలుగా ఆ జర్నలిస్టు ఎవరో చాలా మందికి తెలియదు. కానీ ఆమె ఇచ్చిన ప్రిడిక్షన్.. రాయిటర్స్ అధికారికంగా సోషల్ మీడియాలో ప్రకటించడంతో కలకలం రేగింది. ఆమెకు కాకపోయినా రాయిటర్స్ సంస్థకు ఉన్న ప్రాధాన్యత ద ృష్ట్యా చాలా మంది ఔనా అని ఆశ్చర్యంగా చూశారు. కానీ .. నో చాన్స్ అనే వాళ్లే తప్ప.. అలాంటిది జరుగుతుందని ఎవరూ అనుకోవడం లేదు.

### మోదీ మరోసారి ప్రధాని అవుతారు కానీ తప్పుకోరు!

ప్రధానమంత్రి నరేంద్రమోదీ వయసు కారణంగా తప్పుకుంటారని రాయిటర్స్ కాలమిస్ట్ అంచనా వేశారు. వచ్చే ఏడాది ప్రథమార్థం తర్వాత ఆయన ప్రధాని పదవి నుంచి వైదొగలవచ్చని అంచనా వేశారు. మొదట ఇదే ఓ పెద్ద పజిల్. ఎందుకంటే బీజేపీలో వయసు నిబంధన ఉండవచ్చు కానీ.. మోదీకి ప్రత్యామ్నాయం లేదు. అంతకు మించి ప్రధాని మోదీ సంపూర? ఆరోగ్యంతో చలాకీగా ఉన్నారు. ఆయన విధి నిర్వహణలో అవిశ్రాంతంగా శ్రమిస్తూనే ఉన్నారు. మోదీకి చిన్న అనారోగ్యం అన్న మాటే ఎప్పుడూ వినిపించలేదు. అంత యాక్టివ్ గా ఉన్నప్పుడు ఆయన కూడా రిటైర్మెంట్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే ప్రధాని అభ్యర్థిగా పోటీ పడతారనడంలోనూ సందేహం ఉండదు.

### మిత్రపక్షాలకు ప్రధానమమంత్రి పదవి ఇచ్చే చాన్సే ఉండదు !

ఇక మోదీ వైదొలిగితే.. ఆయన స్థానంలో అమిత్ షా రేసులో ఉంటారని..చెప్పారు. ప్రధాని మోదీ మరో పదేళ్ల తర్వాత రిటైరైనప్పటికీ రేసులో ఉండేది అమిత్ షానే. ఇప్పటికే ఆయన తన పవర్ ఫుల్ రోల్ ను అటు పార్టీలో ఇటు కేంద్రంలో పోషిస్తూనే ఉన్నారు. అయితే రాయిటర్స్ ఎనలిస్టు అనూహ్యంగా చంద్రబాబుతో పాటు లోకేష్ పేర్లను తీసుకు వచ్చారు. మోదీ వయసు కారణంగా తప్పు కుంటే ఆయక కన్నా కొన్ని రోజులు పెద్ద అయిన చంద్రబాబుకు పదవి ఇస్తారని అనుకోవడం అసాధ్యం. కానీ ఆమె అలాగే అనుకున్నారు. ఇక నారా లోకేష్ గురించి చెప్పారు. ప్రధాని పదవికి యంగ్ లీడర్స్ ను ఎంపిక చేసుకోవాలనుకుంటే.. తమ పార్టీలోని నేతల్ని చూసుకుంటారు కానీ లోకేష్ ను చూసుకుంటారా?

### సోషల్ మీడియాలో చెప్పుకోవడానికి తప్ప ఉపయోగాల్లేని విశ్లేషణ

ఇలాంటి బిజారే విశ్లేషణలు వచ్చినప్పుడు సాధారణంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూంటాయి. ఇది కూడా అంతే. ఇలాంటివి జరుగుతాయని కనీసం ఒక్క శాతం మంది కూడా నమ్మడం లేదు. రాష్ట్రపతి ఎన్నికల నాటికి కొంత రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. రాష్ట్రపతి ఎన్నికలు వచ్చే ఏడాది లేవు. 2027జూలైలో ఉన్నాయి. అప్పటికీ అయినా ఇంత భారీగా మార్పులు వస్తాయని అంచనా వేయలేం. రాయిటర్స్ చెప్పేవన్నీ గాలి కబుర్లే. కానీ చెబుతోంది రాయిటర్స్ కాబట్టి కాస్త ఆసక్తికరంగా ఉన్నాయి.

## గోవిందా.. 50 కిలోల బంగారం మాయం!

**మేకార్తి దినపత్రిక,**



తిరుమల కొండపైనే కాదు.. కొండ కిందా వైకాపా హయాంలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఒక వైపు తిరుమలలో పరకామణిలో చోరీ, కల్తీ నెయ్యి, వస్త్రాల కొనుగోళ్లలో అవినీతి అంశాలపై విచారణ జరుగుతుండగా.. తాజాగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి విమాన గోపురం పనుల్లో 50 కిలోల బంగారం మాయమైందనే ఆరోపణలపై విజిలెన్స్ విభాగం లోతుగా విచారణ జరుపుతోంది. 30 విగ్రహాలు ధ్వంసమైన విషయం కూడా తెరపైకి వచ్చింది.

## మారుమూల గ్రామాలు పుట్టెడు సమస్యలతో వాడలు

గంభీరావుపేట మండలం
మెరుగైన వసతులు కరువు
ప్రభుత్వ విద్య..వైద్యం అందక
సామాజిక న్యాయం జరగక
ఏళ్ల తరబడి ఎదురుచూపులు
ప్రతి గ్రామంలో ఒక్కొక్క సమస్య
ప్రతి పేదవారికి పుట్టెడు కష్టాలు
సమస్యకు పరిష్కారం దొరకక
తల్లడిల్లుతున్న అమాయక ప్రజలు
ఎటు చూసినా ఎవరూ లేరు
పట్టించుకునే వారు ఎవరూ రాక
ప్రజలకు పత్రిక స్వేఛలేక
సమస్యలను చూసి చూడనట్టు
వదిలేసేవారు ఉన్నంతకాలం ప్రజలకు నిత్యం అన్యాయమే ఎదురవుతుందిలి

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి..

# పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి .

- శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు..
- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష..



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

పటాన్చెరు మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని.. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్దారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని.. ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.. ఈ అంశంపై పలు సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమఅని పేర్కొన్నారు. వర్షపు నీటిని తరలించేందుకు సర్వీస్ రోడ్డు పై నిర్మిస్తున్న కాలువల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం మూలంగా ప్రారంభానికి ముందే కూలిపోతున్నాయని తెలిపారు. విస్తరణ పనుల్లో వేగం పెంచకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తలితే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో తిరిగి సమావేశమై పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, విద్యుత్ శాఖ డిఈ భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

సింగూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఈ కార్యక్రమం సింగూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ బిక్షపతి ఆధ్వర్యంలో సింగూర్ గ్రామపంచాయతీ ఆఫీసులో సోమవారం ఉదయం 10:30 కు గ్రామ సెక్రెటరీ బిక్షపతి ఆధ్వర్యంలో సర్పంచ్ గా నంది కంటి శ్రీనివాస్. ఉప సర్పంచ్ గా ఎర్రోళ్ల శేఖర్. ఒకటో వార్డ్ మెంబర్ గా యం మొగులయ్య. రెండో వార్డ్ మెంబర్ గా ఎన్ శేఖర్. మూడో వార్డు మెంబర్గా సిహెచ్ యాదమ్మ. నాలుగో వార్డ్ మెంబర్గా ఎం జ్యోతి. ఐదో వాడు మెంబర్గా. ఎర్రోళ్ల శేఖర్ ఉపసర్పంచ్. ఆరో వార్డు మెంబర్గా ఎం కుమార్. ఏడో వాడు మెంబర్గా. అయుషణ. %ూ% ఎనిమిదో వార్డ్ మెంబర్ గా. ఏ బేతయ్య. తొమ్మిదో వార్డ్ మెంబర్ ఎండి సహనాబి. పదో వార్డ్ మెంబర్ గా ఎండి ఆరిఫ్. ప్రమాణ స్వీకారం చేయించారు. సింగూర్ గ్రామంలో జన జాతరగా జనం తరలివచ్చారు ప్రమాణ స్వీకారానికి. సింగూర్ గ్రామంలో యువజన సంఘాలు. గ్రామ పెద్దలు. వివిధ గ్రామాల నుంచి చాలా జనం తరలివచ్చారు. సింగూర్ సర్పంచ్ శ్రీనివాస్ నందికంటి ఇంతకుముందు సింగూర్ ఉప సర్పంచ్ గా ఎన్నో సేవలు చేశాడు. ఎవరైనా ఫోన్ చేసినా ఎవరు ఎవరికైనా ఆపద ఉన్న వారికి తోడుగా నేను ఉన్న అని చెప్పే నాయకుడు నంది కంటి శ్రీనివాస్ సింగూర్ సర్పంచ్. సింగూర్ అంటే శ్రీనివాస్ శ్రీనివాస్ అంటే సింగూర్. ప్రజల మనసులను దోచుకున్న ఏకైక వ్యక్తి నంది కంటి



శ్రీనివాస్. సింగూరు ప్రాజెక్టుగానే ఎవరైనా ఏదైనా కావాలన్నా ఆపదలో ఉన్న సింగర్ ప్రాజెక్టు దగ్గర ఏదైనా సంఘటనలు జరిగిన ముందుండి నేనున్న అని అందరికీ సేవ చేసే భాగ్యం శ్రీనివాస్ కి లభించింది అందుకే సింగూర్ గ్రామస్తులు నందిగాడు శ్రీనివాసును సర్పంచిగా ఎన్నుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు యువజన సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు సింగూర్ నుండి సంగారెడ్డి వరకు ప్రెస్ మీడియా గానీ రిపోర్టర్స్ గాని ప్రింట్ మీడియా గానీ అందరూ వచ్చి సింగూరు సర్పంచ్ నందిగడ్డ శీనును ఆశీర్వదించినారు. అందరి మనసును గెలుచుకున్న మహానుభావుడు సింగూర్ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్. గ్రామ ప్రజలు చెబుతుంటే విన్న మాటలు శ్రీనివాస్ ఎవరికైనా ఈ రాత్రి అయినా ఏ పగలైనా ఎవరికి ఆపద వచ్చిన ఒక్క ఫోను చేసిన వెంబడే పోయి వారికి తోసిన సాయం చేసేవాడంట ఇది గ్రామస్తులు చెప్పిన మాట చుట్టుప్రక్కల ప్రజలు కూడా చెప్పారు. నందిగడ్డ శ్రీనివాస్ సింగూర్ సర్పంచ్ గా మరెన్నో సాలరీ గెలిచి పేద ప్రజలకు బావులు చూసుకుని మంచి పనులు చేసి మళ్లీ గెలవాలని గ్రామస్తులు తెలిపారు

## మిన్పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

యాదగిరి రిపోర్టర్. మిన్పూర్ గ్రామ పంచాయితీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఉదయం 10:00 30 నిమిషాలకు గ్రామపంచాయతీ సెక్రెటరీ




సమక్షంలో సర్పంచ్ పట్లోళ్ల లక్ష్మీ చెన్నారెడ్డి మరియు ఉప సర్పంచ్ గొర్లీల రమేష్ మొదటి వార్డు మెంబర్ దొడ్లే మాణిక్యం రెండో వార్డ్ మెంబర్ చిట్కుల మనీ మూడో వార్డు మెంబర్ చెప్పేయాల శైలజ నాలుగో వార్డ్ మెంబర్ అయ్యవారి లలిత ఆరో వార్డు మెంబర్ ఇందూరు విట్టల్ ఏడో వాడు మెంబర్ సార నాగమణి 8వ వార్డు మెంబర్ వినోద్ విశాల్ 9వ వార్డు మెంబర్ దూదేకుల షకీరా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన నాయకులు యువజన సంఘాలు వివిధ మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు టీఆర్ఎస్ పార్టీ నాయకులు అధ్యక్షులు బోయిని బిక్షపతి మరియు మాజీ ఇంచార్జ్ సర్పంచ్ శ్రీశైలం మరియు మాజీ వార్డు మెంబర్లు అయ్యవారి మురళి చెప్పాలా యాదగిరి తుడుం ప్రవీణ్ టీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పట్లోళ్ల సుభాష్ రెడ్డి మరియు చెప్పాల నవీన్ సారా రాజు సారవిఘ్నేశ్వర్ చెప్పాల వీరేశం చెప్పాలా శ్రీనివాస్ అయ్యవారి రవీందర్ మహిళలు మరియు వృద్ధులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భర్త ఆటో డ్రైవర్.. భార్య సర్పంచ్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



కంగి మండలం ముర్కుంజాల్ సర్పంచిగా సారంగి అనూష లాల్ కుమార్ ఎన్నికయ్యారు. ఎస్సీ మహిళా రిజర్వేషన్ కేటాయించడంతో, బరిలోకి దిగిన ఆమె ఘన విజయం సాధించారు. అనూష భర్త లాల్ కుమార్ ఆటో డ్రైవర్గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తమపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి, ప్రజల సేవకు అంకితమవుతానని ఆమె

## పైడిగుమ్మల్లో విజయవంతంగా సర్పంచ్, వార్డ్ మెంబర్స్ ప్రమాణ స్వీకారం.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కోహిర్ మండల్ పైడిగుమ్మల్ గ్రామ పంచాయతీ లో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు పొందిన అభ్యర్థులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింములు అధ్యక్షతన ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. సభలో ముందుగా పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు అందరికి ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు. నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కొత్తూరు శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సమగ్ర



అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేధాపల్లి సర్పంచ్ గా కొల్లూరు అరుణ బాధ్యత స్వీకరణ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఝరాసంగం మండలం లో మెదపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కొల్లూర్. అరుణ, ఉప్పసర్పంచ్ గా మాజార్,ను వార్డ్ మెంబర్లతో గ్రామ కార్యదర్శి కాంచన ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు. ముల్తాని,మాజీ ఎంపీటీసీ. నరేందర్ రెడ్డీ,కాంగ్రెస్ పార్టీ, నాయకుడు



అభిలాష్ రెడ్డి,సినియర్. నాయకులు ఖలీల్ పాటిల్. దేవాలయ ధర్మ కర్త. నావజ్ రెడ్డి కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యంగా చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు మరియు సాకి చెరువు లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందించిన 3 లక్షల 50 వేల చేప పిల్లలను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి ఫౌండేషన్ కో-ఫౌండర్, పార్టీ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ గారు విడుదల చేశారు. మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం



చేపడుతున్న ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఉచితంగా చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిర ఆదాయం కలగాలని, ఈ అవకాశాలను మత్స్యకారులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం నరసింహులు గారు, మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి గారు, కార్పొరేటర్ మెట్టు కుమార్ గారు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ గారు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి గారు, పలువురు ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## గాలి అనిల్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గూడెం మధుసూదన్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని.. సోమవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన గాలి అనిల్ కుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ నాయకులు శ్రీ గూడెం మధుసూదన్ రెడ్డి గారు. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కంకర సీనయ్య, దస్తగిరి, షకీల్, ఇమ్రాన్, రాజు, తదితరులు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ గారి తరపున, నూతన పాలకవర్గానికి

- హృదయపూర్వక శుభాకాంక్షలు.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులందరికీ ఇవే మా విప్లవాత్మక శుభాకాంక్షలు! గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, సామాజిక న్యాయం పునాదిగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీ పాలన సాగాలని ఆకాంక్షిస్తున్నాము. ముఖ్యంగా కంకోల్ గ్రామ నూతన సర్పంచ్ శ్రీమతి అబ్బెంద మమతా నగేష్ గారికి మరియు వారి బృందానికి ప్రత్యేక అభినందనలు."అధికారం ప్రజల



సేవకే.. అభివృద్ధి అందరి కోసమే!"ఇట్లు,రమేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి,తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కోసం చిన్న కొటేషన్:"తెలంగాణ పల్లెల్లో నేడు కొత్త వెలుగులు.. నూతన పాలకవర్గాలకు జన నీరాజనాలు! ప్రజా పక్షపాతిగా, అభివృద్ధి ప్రదాతలుగా మీరు ఎదగాలని కోరుకుంటూ.. - రమేష్ యాదవ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ."దీనిని మీరు వాట్సాప్ స్టేటస్ లేదా ఫేస్‌బుక్ పోస్ట్‌గా వాడుకోవచ్చు. ఇంకా ఏమైనా మార్పులు చేయమంటారా?

## హుగ్గేల్లీ గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

జహీరాబాద్ మండలం హుగ్గేల్లీ గ్రామ సర్పంచిగా సోమవారం పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మరియు పంచాయతీ వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా జహీరాబాద్ యం.పి.డి.ఓ మహేందర్ రెడ్డి మరియు యం.పి.వో అనూష,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి.రాజు,సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి,బాల్ రాజు, రాజశేఖర్,



సురేష్, పాండురంగా రెడ్డి, మోహన్, సిద్దారెడ్డి, ఇసాంమోద్దిన్,నర్సింహులు,తుక్కా రెడ్డి,బోయిని అంజన్న,సతీష్,పోతురాజు నిఖిల్,సంగెం.రాములు,ఇంద్రారెడ్డి,క్యాదరి సంగమేశ్,ప్రభు సాగర్ మరియు కాంగ్రెస్ నాయకులు,ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాణీనికేతన్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



ప్రముఖ విద్యావేత్త, మహానుభావుడు మ్యాథమెటిషియన్ శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక వాణీనికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీనివాస రామానుజన్ జీవితం, గణితశాస్త్రానికి ఆయన చేసిన విశేష సేవలను కొనియాడారు. రామానుజన్ గొప్ప ప్రజ్ఞాశాలి, అపార ప్రతిభావంతుడు అని, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడిగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జీవితం యువతకు దిశానిర్దేశకమని తెలిపారు. అనంతరం కళాశాల సీనియర్ మ్యాథ్స్ ఫ్యాకల్టీ సంపత్ సార్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో గణితం విడదీయరాని భాగమని చెప్పారు. అక్షరజ్ఞానం ఉన్నా లేకపోయినా గణితం ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీకాంత్, మ్యాథ్స్ లెక్చరర్లు కుమార్, సునీత, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వంచనగిరి సర్పంచ్‌గా ఘన విజయం:

– కమల బిక్షపతి దంపతులకు ఎమ్మార్పీఎస్ సన్మానం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



గీసుకొండ మండలం వంచనగిరి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన కొమ్ముల కమల బిక్షపతి దంపతులను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమ్మిండ్ల క్లెమెంట్ మాదిగ దంపతులకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లెమెంట్ మాదిగ మాట్లాడుతూ వంచనగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ గ్రామాన్ని విజయపథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, దుగ్గొండి మండల అధ్యక్షులు అమరేందర్, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సర్పంచ్ వార్డు మెంబర్లను సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



పరకాల నియోజకవర్గం దామెర మండలం పసరగొండ గ్రామ%శీ% నూతనంగాఎన్నికైనటువంటి కొట్టే శ్రీవాణి రమేష్ ఉప సర్పంచ్ మంద మనోజ్ వార్డ్ మెంబర్లు మరియు కొగిల్వాయి గ్రామం నూతనంగా ఎన్నికైనటువంటి చుక్క వనిత మహేందర్ మరియు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసురు విజయ్ చందర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు మంద ఐలయ్య జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి మండల్ అధ్యక్షులు వేల్పుల రాజ్ మాజీ సర్పంచ్ మంద రమేష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జింతేందర్ జంగిలి నాగరాజు ఏబీవీపీ నాయకులు పున్నం వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ గా అమృత్ ప్రమాణస్వీకారం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



ఝరాసంఘం మండలం బొప్పనపల్లి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ గారి పాలకవర్గం కొలువుదీరడంతో గ్రామమస్తులు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో డిసెంబర్ 14న జరిగిన ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమృత్ సర్పంచిగా గెలుపొందడంతో ఈరోజు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. అమృత్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఏ సమస్య ఉన్న సామరస్యంగా బేధాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అనిల్ పాటిల్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు . కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షకిల్ మాజీ సర్పంచ్ మోగులమ్మ బాలయ్య కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి రామచందర్ మొగులయ్య, నరసమ్మ రాజు, తదితరులు పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతం చేశారు.

# పేదలకు చుట్టం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయవద్దు..

– మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కేంద్రం పునర్ ఆలోచన చేయాలి..

– పని హక్కును తొలగించడం దారుణం..

– రాష్ట్రాలపై అదనపు భారం మోపడం సరైనది కాదు..

– జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



నాడు యూపీఏ ప్రభుత్వ హాయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ చైర్ పర్సన్ సోనియా గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతిపిత గాంధీజీ ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చేందుకు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని, ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణమని గాంధీజీ పేరును మళ్లీ పెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం సిరాజ్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంపై కేంద్రం అవలంబిస్తున్న వైఖరిని నిరసించారు. పేద ప్రజలకు ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో పేదలకు చుట్టంగా చట్టం తయారు చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేదలు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ తీసుకొచ్చారని తెలిపారు. తద్వారా పేదలు గ్రామీణ మహిళలు ఆర్థిక ఉపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహద పడిందని తెలిపారు. 2006 ఫిబ్రవరి 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపూర్ జిల్లాలో అప్పటి యూపీఏ ప్రభుత్వ హాయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. రెండు దశాబ్దాల పాటు గ్రామీణ జీవితాల్లో వెలుగులు నింపిందని వంద రోజులు పని కల్పించడమే హక్కుగా ఉపయోగపడిందని తెలిపారు. మహిళా సాధికారిత, గ్రామాల్లో ఆస్తుల సృష్టించడంలో వ్యవసాయ సుస్థిరతకు ప్రధానంగా నిలిచిందని నగదు ఆదాయానికి భరోసా కల్పించే చక్కని పథకంగా ఉపాధి హామీ పథకం ప్రయోజనం కలిగించిందని తెలిపారు. దేశంలో కోట్లాదిమంది ఆదాయ వనరులుగా ఈ పథకం నిలిచిందని అనేకమంది శ్రమ దోపిడీ నుంచి విముక్తులు అయ్యారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మిక మార్కెటింగ్ అందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని చెప్పారు. గ్రామాల్లో నీటి నిల్వల కోసం సాగునీటి నిల్వల కోసం. కుంటలు.. చెక్ డ్యామ్ ల నిర్మాణం గ్రామీణ రహదారుల నిర్మాణం నీటి వసతి కల్పన భూగర్భ జలాల పెంపునకు చర్యలు వ్యవసాయ బావుల పునరుద్ధరణ తో పాటు అనేక కార్యక్రమాలు కింద చేపట్టారని గ్రామాలు కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహాత్మాగాంధీని పేరు తొలగించిందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి గ్రామీణ బిల్లు పాలసీ పేరిట మరో పేరు పెట్టడం దారుణం అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బిల్లు కొత్తగా తీసుకురావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపుతున్నదని తెలిపారు. ఈ పథకంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 భరించాలని నిబంధనలు పెట్టడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 40 శాతం నిధులు భరించాలని లక్ష్యం పెట్టడం దారుణం అన్నారు. ఇప్పటికే రాష్ట్రం ప్రభుత్వాలు అరకుర నిధులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటే మళ్ళీ కేంద్ర ప్రభుత్వం అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు. ఉపాధి హామీ కూలీలకు సాంకేతికంగా బయోమెట్రిక్ జిపిఆర్ఎస్ పెట్టాలని నిబంధన తీసుకురావడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త నిబంధన పెట్టడం వల్ల కూలీలకు అన్యాయం జరుగుతుందని ఆదాయం దక్కనీ పరిస్థితి కల్పించినట్లు అవుతుందన్నారు. కొత్త బిల్లు వల్ల పని అనే హక్కు కూలి నుంచి చేజారి పోతుందని ఈ విషయాలన్నింటినీ కేంద్రం పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ పేరు తొలగింపు పై పునరాలోచన చేయాలని అది చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున పోరాటం చేసి తీరుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని గ్రామ గ్రామానా ఎండగడతామని ఆరోపించారు.

# ఫ్యూచర్ ఫిఫ్త్ సిటీ ఏర్పాటు చేయండి

– మంజీరా పరీవాహక ప్రాంత అభివృద్ధి పై మంత్రికి వివరించిన ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ గుప్త

– సింగూరును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయమని వినతి

– ప్రాజెక్ట్ మధ్యలో ఉన్న ఐల్యాండ్ తీర్చిదిద్దమని కూడా వినతి

– సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర

– 22ఏఎన్డీఎల్1: మంత్రి దామోదర కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ గుప్తా

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23

జోగిపేట, డిసెంబరు 22:అందోలు నియోజకవర్గం లోని మంజీరా నది పరీవాహక ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా 'ఫ్యూచర్ ఫిఫ్త్ సిటీ' ఏర్పాటు చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ గుప్త రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. సోమవారం, హైదరాబాద్ లోని మంత్రి అధికారిక నివాసం లో గంగా జోగినాథ్ గుప్త మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంజీరా నది పరివాహక ప్రాంతం ఏర్పాటు వల్ల అందోలు నియోజకవర్గం విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రికి వివరించారు. దీనితో పాటు,సింగూరు రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అక్కడి సహజ వనరులను పరిరక్షిస్తూ పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రాజెక్ట్ మధ్యలో ఉన్న ఐల్యాండ్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్ది, పర్యాటక, పర్యావరణ పరిరక్షణ కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. దీనివల్ల ప్రాంతీయ అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్రానికి ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని గంగా జోగినాథ్ గుప్త మంత్రిని కోరారు. వీటికి సంబందించిన ప్రతిపధనలను మంత్రికి వినతిపత్రం రూపంలో సమర్పించారు..



కాగా, జోగినాథ్ గుప్త చెప్పిన విషయాలను ఓపికగా విన్న మంత్రి దామోదర రాజనర్సింహ.. సానుకూలంగా స్పందించారని జోగినాథ్ గుప్త తెలిపారు.. వీటి ఏర్పాటును పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారని జోగినాథ్ గుప్త వివరించారు.

## ఆధ్యాత్మికత మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది

– దాస్యం వినయ్ భాస్కర్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



ఆధ్యాత్మికత మనిషిలో క్రమశిక్షణ, దృఢచిత్తం, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఆరెపల్లిలోని హరిహర అయ్యప్ప క్షేత్రంలో నిర్వహించిన మహాపడి పూజ కార్యక్రమానికి ఆయన సతీసమేతంగా హాజరయ్యారు. అయ్యప్ప స్వాములతో కలిసి మణికంఠ స్వామిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆలయాల అభివృద్ధికి విశేష కృషి జరిగిందని గుర్తుచేశారు. అన్ని మతాల విశ్వాసాలను కాపాడుతూ, సర్వమతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ పండుగలను ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించిన విషయాన్ని వివరించారు. మాలధారణ మనిషిలో దృఢచిత్తాన్ని పెంచి దేవుడిపట్ల విశ్వాసాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, చెన్నం మధు, సోదా కిరణ్, నాయకులు నార్లగిరి రమేష్, మిట్టపెల్లి రమేష్, శ్యామ్‌సుందర్ రెడ్డి, పున్నం చందర్, కుచన సునీల్, శరత్ చంద్ర, చాగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గం...

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 23



పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ లలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ పాలకవర్గం సోమవారం నాడు గ్రామ పంచాయతీ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో మండల కేంద్రంలోని ఎంపీడీవో చందర్ చేతుల మీదుగా, కల్లూరి సంధ్య హన్మాండ్లు ( బజరంగ్) ఉప సర్పంచ్ గులాం నభి వార్డుమెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ లో నూతన సర్పంచ్ మరియ పాలకవర్గం నేడు ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్ గా కల్లూరి సంధ్య హన్మాండ్లు ని నమ్మకం తో ఓట్లు వేసి గెలపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ లో ఎన్నుకోబడిన నూతన సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడం ప్రజల సంక్షేమమే దేయంగా సర్పంచ్ లు పని చేయాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలు నూతన పాలక వర్గాన్నీ పూలమాల శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు.గ్రామ ప్రజలు, తదితరు పాల్గొన్నారు.

# ఈ జీవితం ఆయనకే అంకితం -తేజ సజ్జ



చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ మొదలుపెట్టి.. సమంత లీడ్ రోల్ పోషిస్తూ వచ్చిన 'ఓ బేబీ' చిత్రం ద్వారా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి, ఆ తర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'జాంబిరెడ్డి' సినిమాతో హీరోగా మారారు. ఇక హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా ప్రేక్షకులను మెప్పించిన తేజ సజ్జా.. ఇప్పుడు సూపర్ యోధాగా మిరాయ్ చిత్రంతో సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలోనే పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న తేజా సజ్జా తన జీవితం ఆయనకే అంకితం అంటూ పలు ఊహించని కామెంట్లు చేశారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.తేజ సజ్జా తన మిరాయ్ మూవీ ప్రమోషన్స్ లో మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీలోకి రావడానికి మెయిన్ కారణం చిరంజీవి గారే.. చిరంజీవి సార్ ఆరోజు నా ఫోటో చూజ్ చేసుకోకపోయి ఉంటే నేను ఇప్పుడు ఇండస్ట్రీలో ఉండేవాడిని కాదు.ఎందుకంటే 'చూడాలని ఉంది' సినిమా టైంలో చాలామంది చిన్న పిల్లల ఫోటోలు చిరంజీవి సార్ దగ్గరికి వచ్చాయి.. అందులో ఎవరినైనా ఒకరిని సెలెక్ట్ చేయమని సార్ కి చెప్పారు.కానీ ఆయన ఆరోజు నా ఫోటోనే సెలెక్ట్ చేశారు. ఒకవేళ ఆరోజు చిరంజీవి సార్ నా ఫోటో సెలెక్ట్ చేయకపోయి ఉంటే ఈ రోజు ఇండస్ట్రీలో నేను ఉండే వాడిని కాదు. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ సినిమా జీవితం ఆయనకే అంకితం" అంటూ తేజా సజ్జా ఇన్ డైరెక్ట్ గా కామెంట్ చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. "నా చిన్నతనంలో నేను ఎంతోమంది గొప్ప వ్యక్తుల మధ్య పెరిగాను. ముఖ్యంగా చిరంజీవి నన్ను సొంత కొడుకులాగే చూసుకున్నారు.అందుకే చిరంజీవి సార్ మీద నాకు చాలా గౌరవం.. ఇక చిన్నతనంలో చాలామంది హీరోలతో నటించాను. పెద్దయ్యాక కూడా హీరో అవుతాను.. సినిమాల్లోనే రాణిస్తాను అని చెబితే మా వాళ్ళు భయపడ్డారు. ఎందుకంటే బ్యాక్ గ్రౌండ్ లేదు కాబట్టి.. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అని మా వాళ్లకు భయం.కానీ పట్టుబట్టి ఇండస్ట్రీలోకి వచ్చాను.హనుమాన్ మూవీ హిట్ అయిన సమయంలో చిరంజీవి సార్ నాకు ఫోన్ చేసి దాదాపు 20 నిమిషాలు మాట్లాడి ఇండస్ట్రీలో ఎలా నిలదొక్కుకోవాలి.. ఎలాంటి సినిమాలు చూజ్ చేసుకోవాలి..ఫ్యూచర్లో ఎలా ఉండాలి అని ఎన్నో విషయాలు చెప్పారు. నేను చేసిన ఓ బేబీ సినిమా టైంలో నేను ఇండస్ట్రీలో అందరికీ తెలియడం కోసం సమంత నన్నే ప్రమోషన్స్ కి ఎక్కువగా వెళ్ళమన్నారు.సినిమాల్లోకి వచ్చిన కొత్తలో అందరిలాగే నేను కూడా ఇబ్బందులు పడ్డాను.. ఎంతోమంది మొహం మీద తిరస్కరించిన వాళ్ళు ఉన్నారు.అలా ఎన్నో అవమానాలు, ఛీదరింపులు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఎన్నో కష్టాలు పడ్డ తర్వాత నా మీద నాకు నమ్మకం కలిగింది.ఏదైనా సాధించగలను అని ఫిక్స్ అయ్యి ఇండస్ట్రీలోకి వచ్చాను.చాలామంది సినిమాల్లోకి వచ్చిన కొత్తలో నన్ను మోసం చేశారు. అందులో పెద్ద పెద్ద వాళ్లే ఉన్నారు. ఓ స్టార్ డైరెక్టర్ అయితే నన్ను ఆయన సినిమా కోసం తీసుకొని..ఏకంగా 15 రోజులు షూట్ చేశాక అందులో నుండి తీసేశారు. కానీ ఆ తర్వాతే నా ప్లేస్ లో వేరే హీరోని తీసుకుంటారని అర్థమైంది. ఇక ఆ హీరోకి సీన్స్ ఎలా ఉంటాయో చూపించడం కోసమే నాతో మాక్ షూట్ చేశారని చాలా లేటుగా అర్థమైంది అంటూ తనకి ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో జరిగిన చేదు అనుభవాలను కూడా పంచుకున్నారు తేజ సజ్జా.. అయితే ఆ డైరెక్టర్ ఎవరు అనేది మాత్రం బయట పెట్టలేదు.

# సోలో రిలీజ్ రష్మిక మూవీకి కలిసి వచ్చేనా..?






టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతున్న రష్మిక మందన్న మరో వైపు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలతో అలరించే ప్రయత్నం చేస్తోంది. 2022లో 'గుడ్ బై' సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన రష్మిక మందన్న ఆ సినిమాతో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. పుష్ప సినిమాతో వచ్చిన క్రేజ్‌తో హిందీలో వరుస ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా బ్యాక్ టు బ్యాక్ సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. 2023లో మిషన్ మజ్ను సినిమాతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా కూడా రణబీర్ కపూర్ హీరోగా తెలుగు దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. యానిమల్ సినిమా దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లు సాధించడంతో పాటు, రష్మికకి మంచి స్టార్‌డం తెచ్చి పెట్టింది.యానిమల్ తర్వాత బాలీవుడ్ నుంచి మరిన్ని సినిమా ఆఫర్లు వస్తున్నాయి. రష్మిక ఒప్పుకోవాలే కానీ ఏడాదికి రెండు మూడు బాలీవుడ్ సినిమాలను చేసే అవకాశాలు వచ్చాయట. కానీ రష్మిక మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. ఛావా సినిమాతో మరో బ్లాక్ బస్టర్‌ను బాలీవుడ్‌లో అందుకున్న రష్మిక మందన్నకి సల్మాన్ ఖాన్ తో నటించిన సికిందర్ సినిమా చాలా పెద్ద నిరాశను మిగిల్చింది. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన సికిందర్ మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్ద ఫ్లాప్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈమె చేతిలో బాలీవుడ్ మూవీ 'థామ' ఉంది. వచ్చే నెలలో దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా విషయమై రష్మిక చాలా నమ్మకంగా కనిపిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.టాలీవుడ్ సినిమాలకు సంక్రాంతి, దసరా సీజన్ అత్యంత కీలకమైనది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా సంక్రాంతికి వచ్చే ఫ్యామిలీ సినిమాలు ఈజీగా వంద కోట్ల వసూళ్లు రాబట్టే అవకాశాలు ఉన్నాయి. బాలీవుడ్‌లోనూ అదే సెంటిమెంట్ ఉంది. అయితే సంక్రాంతికి కాకుండా హిందీ సినిమాలు దీపావళికి వస్తే భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉంటాయి. బాలీవుడ్ స్టార్స్ లో ఎక్కువ శాతం మంది తమ సినిమాను ఏదో ఒక దీపావళికి తీసుకు రావాలని ఆశ పడుతారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సారి కూడా దీపావళికి మూడు నాలుగు సినిమాలు బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద పోటీకి నిలుస్తాయని అనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చి, చివరకు 2025 దీపావళికి కేవలం రష్మిక మందన్న, ఆయుష్మాన్ ఖురానా కలిసి నటించిన 'థామ' సినిమా మాత్రమే విడుదల కాబోతుంది.దీపావళికి వస్తుందని ఆశించిన ధురంధర్ సినిమాను వాయిదా వేశారు. క్రిస్మస్ కానుకగా ఆసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా కాంతార చాప్టర్ 1 సినిమాను సైతం 2025 దీపావళికి వస్తుందని అంతా భావించారు. కానీ ధురంధర్ సినిమా మాదిరిగానే కాంతార సినిమా దీపావళి బరిలో నిలవడం లేదు. ఇతర హిందీ సినిమాలు ఏవీ కూడా దీపావళికి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దాంతో థామ సినిమా సోలో రిలీజ్ కానుంది. రష్మిక మందన్న ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో నిరాశ పరిచిన నేపథ్యంలో ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని అభిమానులు ఎదురు చూస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న రష్మిక మందన్నకి థామా సినిమా హిట్ అయితే తప్ప ముందు ముందు రాబోతున్న సినిమాలకు మార్కెట్ క్రియేట్ అయ్యే పరిస్థితి లేదు.

# నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదు: సల్మాన్ ఖాన్



సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. అతడి తీవ్ర ఆరోపణలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. తాను దబాంగ్ 2 కి దర్శకత్వం వహించనని చెప్పినందుకు తనపై చాలా దుష్ప్రచారం సాగించారని సల్మాన్ పైనా, అతడి కుటుంబీకుల పైనా ఆరోపించారు అభినవ్. దబాంగ్ దర్శకుడి ఆరోపణల నేపథ్యంలో.. సల్మాన్ ఖాన్ ఇంత దుర్మార్గుడా? అంటూ సోషల్ మీడియాల్లో చర్చ నడిచింది. సల్మాన్ చాలామంది జీవితాలను కెరీర్ ని నిలబెట్టాడని చెబుతుంటారు. అతడు ఇప్పటికే చాలా మంది ఔత్సాహిక నటీనటులను వెండితెరకు పరిచయం చేసాడు. నటవారసులను కూడా ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టాడు. వాళ్లలో కొందరు బాగానే అవకాశాలు అందుకుంటున్నారు. కానీ అభినవ్ కశ్యప్ తీవ్ర ఆరోపణలు ఆశ్చర్యం కలిగించాయి. ఇప్పుడు బిగ్ బాస్ షోలో పార్టిసిపెంట్ సల్మాన్ పై ఇదే తరహా కామెంట్ చేయడం షాకిస్తోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల బిగ్ బాస్ 19 వీకెండ్ కా వార్ కార్యక్రమంలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టారు. తాను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదని, అయితే కొందరు తమ కెరీర్ ని నాశనం చేస్తున్నానని ఆరోపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఎపిసోడ్‌లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన తన సోదరుడు షాబాజ్ బాదేశాకు మద్దతుగా షెహ్నాజ్ కనిపించింది. మీరు చాలా మంది కెరీర్‌లను నాశనం చేశారట కదా? అని షెహ్నాజ్ ఈ షోలో నేరుగా సల్మాన్ ని ప్రశ్నించింది. నేను ఎవరి కెరీర్‌ను చేయలేదు. కెరీర్‌లను తయారు చేసేది దేవుడు.. నేను కాదు. చాలా మంది కెరీర్‌లను నాశనం చేశానని నాపై ఆరోపణలొచ్చాయి. ముఖ్యంగా కెరీర్‌లు నాశనం అయిన వారు ఎవరూ నా చేతుల్లో లేరు. కానీ ఈ రోజుల్లో నాశనం కావడం సర్వసాధారణం. అయినా నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేసాను? నేను నాశనం చేయగలిగితే.. అది నా కెరీర్‌ను మాత్రమే! అని సల్మాన్ వివరణ ఇచ్చాడు. ఈ ఎపిసోడ్ లో ప్రత్యక్షమైన షెహ్నాజ్ గిల్ ఎవరో పరిచయం అవసరం లేదు. బిగ్ బాస్ 13 లో పాపులర్ పోటీదారు. సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కి జాన్(2023) తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వీరం రీమేక్ గా రూపొందించిన ఈ సినిమా డిజాస్టరైన సంగతి తెలిసిందే.

# నాని.. ఆ రెండిటి లెక్క వేరే లెవెలా..?




న్యాచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను నాని ఇప్పటివరకు తీసిన సినిమాలన్నిటీ కన్నా ఎక్కువ బడ్జెట్ తో తీస్తున్నారు. నాని కూడా కథ బాగా రావడతో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వట్లేదని టాక్. ది ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ రాబోతుంది. ఈ సినిమాతో మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు నాని. ప్యారడైజ్ సినిమా 2026 మార్చి ఎండింగ్ కి రిలీజ్ ప్లాన్ చేశాడు నాని.ఈ సినిమా తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో ఒక స్టైలిష్ యాక్షన్ సినిమా చేస్తాడని టాక్. ఓజీ తర్వాత సుజిత్ నానితో చేయడం ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమాను డివివి దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారట. నాని ది ప్యారడైజ్ ఒక లెక్కగా వస్తుంటే దాన్ని మించేలా నాని సుజిత్ సినిమాతో రాబోతున్నాడు. నెక్స్ట్ సమ్మర్ ది ప్యారడైజ్ రిలీజ్ అవ్వడం ఆలస్యం నాని సుజిత్ సినిమా మీద ఫోకస్ చేస్తాడని తెలుస్తుంది. ఐతే నాని కూడా ఈ రెండు సినిమాలతో తన మార్కెట్ ని మరింత పెంచుకోవాలని చూస్తున్నాడు.అందుకే రాబోతున్న రెండు సినిమాలు ఒకదాన్ని మించి మరొకటి అనిపిస్తాయట. శ్రీకాంత్ ఓదెల ది ప్యారడైజ్ అయితే వేరే లెవెల్ లో ఉంటుందని ఇప్పటికే సినిమా ప్రోమోలతో అర్థమైంది. ఇక సినిమా వస్తే ఎలాంటి హంగామా చేస్తుందో చూడాలి. సినిమాలో నాని జడల్ రోల్ లో దుమ్ము దులిపేస్తాడని టాక్.సుజిత్ ఓజీ తర్వాత చేయబోతున్న నాని సినిమా కూడా భారీ స్థాయిలో ఉండబోతుందట. ఈ సినిమా మేజర్ పార్ట్ యూరప్ లో ఉంటుందట. సినిమాలో సౌత్ ఇండియా స్టార్ ఒకరు ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తారని టాక్. మొత్తానికి నాని ప్లానింగ్ మరోసారి టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారింది. టైర్ 2 హీరోల్లో నానినే కంటిన్యూగా సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ వస్తున్నాడు. తప్పకుండా నాని ఈ రెండిటితో కూడా తన మార్క్ హిట్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే నాని నుంచి దసరా సినిమా వస్తేనే సర్ ప్రైజ్ అయిన ఆడియన్స్ ఈసారి ది ప్యారడైజ్ లో ఊర మాస్ సినిమా వస్తుంది.సుజిత్ సినిమా విషయంలో కూడా యాక్షన్ బ్లాక్స్ నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాల అప్డేట్స్ నాని ఫ్యాన్స్ ని సూపర్ ఎగ్జైట్ అయ్యేలా చేస్తున్నాయి.

# చైనా వాల్ దాటిన 'మిరాయ్' పాప



చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది.చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది. ముంబైలో ఒక్క ఛాన్స్ అంటూ అవకాశాల కోసం వెతికిన ఈ మోడల్ కం నటి, ఉన్నట్టుండి తేజ సజ్జా సినిమాతో వరల్డ్ ఫేమస్ కాబోతోంది. కొత్తమ్మాయ్ అయినా కానీ తనవైన వన్నె చిన్నెలు, గ్లామరస్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఏ నోట విన్నా ఈ అమ్మడి లక్ గురించే గుసగుస. పేరు రితిక నాయక్. ఢిల్లీలోని ఒడియా కుటుంబంలో జన్మించిన ఈ ప్రతిభావని టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకుంటోంది. 2019లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ యొక్క 12వ సీజన్‌ను గెలుచుకున్న తర్వాత వినోద పరిశ్రమలో బిగ్ డ్రీమ్స్ ని నెరవేర్చుకోవడానికి ప్రయాణం ప్రారంభించింది. కాలేజ్ డేస్ నుంచే నటన అంటే ఈ భామకు ఆసక్తి. ఆరంభం అశోక వనంలో అర్జున కళ్యాణం (2022)తో తెరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో వసుధగా తనదైన అద్భుత నటనతో యువతరాన్ని ఆకట్టుకుంది. విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి విద్యాసాగర్ చింత దర్శకత్వం వహించారు. ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాలో రితిక నటనకు ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత రవితేజ ఈగిల్ లో కీలక పాత్ర పోషించినా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఇప్పుడు మిరాయ్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా పాపులరైపోతోంది. హనుమాన్ చిత్రంతో తేజ సజ్జా పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు తెచ్చుకోవడంతో ఇప్పుడు ఇది ఈ భామకు కూడా కలిసొస్తోంది. మిరాయ్ కథ, విజువలైజేషన్ పాన్ ఇండియా అప్పీల్ తో అలరించడంతో మార్కెట్లో ఈ మూవీపై బోలెడంత బజ్ పెరిగింది. ఇక ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడితే, తేజ సజ్జాతో పాటు రితిక నాయక్ దశ తిరిగిపోతుందని కూడా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి కొత్తమ్మాయే అయినా, సినిమా రిలీజ్ తర్వాత అమాంతం తన రేంజ్ మారిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక రితిక ఇప్పటికే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సినిమాలోను అవకాశం అందుకుంది. ఈ ఏడాది మార్చిలో ఈ సినిమా ప్రారంభమైంది. చూస్తుండగానే మిరాయ్ పాప చైనా వాల్ దాటేస్తోంది.. దేవీశ్రీ పాడిన పాటలోని ఒక అద్భుతమైన సింగిల్ లైనర్ వర్ణనలా ఇండస్ట్రీలో దూసుకుపోతోంది

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com